రహదారుల సమస్యలు తీర్చేందుకు కృషి

జలాల్‌పురంలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మందుల సామేల్

- ఎమ్మెల్యే మందుల సామేల్
- జలాల్‌పురంలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

తిరుమలగిరి, ఫిబ్రవరి 23 : నియోజకవర్గంలో రోడ్లను నిర్మించి ప్రజలకు రహదారుల సమస్యలు లేకుండా తీర్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జలాల్‌పురం నుంచి గుల్లబండతండాకు రూ.2.25 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గంలోని రోడ్ల నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో రోడ్డు సమస్యలు లేకుండా చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నరేశ్, నాయకులు దాచేపల్లి శ్రీను, జుమ్మిలాల్, జనార్దన్, అశోక్‌రెడ్డి, దాచేపల్లి వెంకన్న, వీరశేఖర్, కొమ్ము వెంకటమ్మ, కందుకూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

పాలకవీడు : శూన్యపహాడ్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీటీసీ కవిత

పాలకవీడు, ఫిబ్రవరి 23 : మండలంలోని ఎల్లాపురం, సజ్జాపురం, శూన్యపహాడ్ గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ గోపాల్, ఎంపీటీసీ కవిత శుక్రవారం వేర్వేరుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఎంఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ.15 లక్షలతో ఎల్లాపురం, సజ్జాపురం గ్రామాల్లో అలాగే రూ.7 లక్షలతో శూన్యపహాడ్ గ్రామంలో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకుడు రామారావు, నాయకులు మోతీలాల్‌నాయక్, నీమానాయక్, శేషిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేందర్ పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలోని ప్రధాన రహదారి నుంచి హోసన్న మందిరం మీదుగా వీవీహెచ్ఎస్ స్కూల్ వరకు సీసీ రోడ్డు పనులను మాన్‌ఫోర్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ వినోద్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో పనులు చేపట్టినట్లు కాంగ్రెస్ నాయకుడు ఆదూరి కిశోర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో శుభోదయ యూత్ అధ్యక్షులు గాదె జయభారత్‌రెడ్డి, గాయం రామచంద్రారెడ్డి, దైదా రాయ్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

ఓరియంటేషన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కృష్ణయ్య

- డీఐఈఓ కృష్ణయ్య

సూర్యాపేట అర్బన్, ఫిబ్రవరి 23 : ఈ నెల 28 నుంచి జరుగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జానపాటి కృష్ణయ్య అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సీఎస్, డీఓ, కస్టోడియన్లకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ 28 నుంచి మార్చి 16 వరకు పరీక్షలు జరుగనున్నాయని, దానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 16,602 మంది పరీక్షలకు హాజరు అవుతున్నారని అందులో 8,285 మంది ఫస్టియర్ కాగా మిగిలిన 8,317 మంది సెకండియర్ విద్యార్థులు. ఈ సందర్భంగా ఒకేషనల్ విద్యార్థులకు అవసరమైన మెటీరియల్‌ను ఆవిష్కరించారు. అనంతరం పదవీ విరమణ పొందుతున్న అధ్యాపకులు రవి, సోమయ్యను ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్స్ ఆర్.కుమార్, ప్రభాకర్‌రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

నేటి నుంచి చీదెళ్ల జాతర

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 23 : మండలంలోని చీదెళ్ల గ్రామ శివారులో తెల్ల బండపై వెలసిన లక్ష్మీతిరుపతమ్మ జాతర ఉత్సవాలు అమ్మవారి ఊరేగింపుతో శనివారం వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలు ఈ నెల 29 వరకు కొనసాగనున్నాయి. నేడు అమ్మవారి ఊరేగింపు, 25న ప్రభబండ్ల ఊరేగింపు, కోలాట ప్రదర్శన నడుమ తంగెళ్లగూడెంలో దేవతా మూర్తుల ఊరేగింపు నిర్వహిస్తారు. 26న తెలుగు రాష్ట్రాల స్థాయిలో కబడ్డీ పోటీలు, 27న చెట్లముకుందాపురంలో అమ్మవారి ఊరేగింపు, కల్చరల్ పోగ్రాం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 28న రామన్నగూడెంలో అమ్మవారి ఊరేగింపు, మహిళా కోలాట పోటీలు, భక్తులకు అన్నదానం. అదే రాత్రి వైజాక్ వారిచే ఆట-పాట, 29న స్వామివార్లకు రుద్ర యాగం, భక్తజన సందోహం నడుమ కల్యాణ మహోత్సవం నిర్వహించడంతో జాతర ముగియనున్నది.

ఎస్ఐ సైదులుకు బీఆర్ఎస్ నాయకుల సన్మానం

ఎస్ఐ సైదులును సన్మానిస్తున్న బీఆర్ఎస్ మండల నాయకులు

నూతనకల్, ఫిబ్రవరి 23 : నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన జూకూరి సైదులును బీఆర్ఎస్ మండల నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య, జిల్లా నాయకులు భూరెడ్డి సంజీవరెడ్డి, నాయకులు చూడి లింగారెడ్డి, బత్తుల సాయిల్, బద్దం ప్రశాంత్‌రెడ్డి, బత్తుల విద్యాసాగర్, బత్తుల విజయ్‌కుమార్, కొచ్చెర్ల బాబు పాల్గొన్నారు.

నేటి నుంచి టెక్నికల్ సర్టిఫికేట్ పరీక్షలు

సూర్యాపేట అర్బన్, ఫిబ్రవరి 23 : టెక్నికల్ సర్టిఫికేట్ లోయర్, హయ్యర్, డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ పరీక్షలు నేచి నుంచి ఈ నెల 27 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నం-2, ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మామ్) జడ్పీహెచ్ఎస్ గర్ల్స్, జడ్పీహెచ్ఎస్ బాయ్స్ మొత్తం 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్షలు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అలాగే మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 వరకు జరుగనున్నాయి.

టైలరింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు కుట్టు మిషన్ వెంట తీసుకు రావాలని సూచించారు.

కోదాడ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి
- రూ.40 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కోదాడ పట్టణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పద్మావతి, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రమీల

కోదాడ, ఫిబ్రవరి 23 : కోదాడ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణ పరిధిలో సుమారు రూ.40 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీలతో కలిసి ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. ముందుగా పట్టణంలోని విజయవాడ హైవేను ఆనుకుని దుర్గాపురం, కొమరబండ, వైజంక్షన్ వద్ద స్వాగత ఆర్చీ నిర్మాణ (రూ.కోటి) పనులకు, శ్రీరంగాపురం, బాలాజీనగర్‌లో రూ.2.86 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి, ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద రూ.50 లక్షలతో కూడలి అభివృద్ధికి, చెరువు కట్ట సుందరీకరణకు రూ.8 కోట్లు, శ్రీమన్నారాయణ కాలనీలో అమృత్ 2.0 పథకం కింద తాగునీటి కోసం రూ.25.80 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని 18వ వార్డులో రూ.8 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను, ఆరో వార్డులో రూ.4 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, శ్రీమన్నారాయణ కాలనీలో రూ.6 లక్షలతో నిర్మించిన పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణాన్ని ఒక మోడల్‌గా తీర్చిదిద్ది అన్ని రంగాల్లో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఏర్నేని వెంకటరత్నం బాబు, ఆర్డీఓ సూర్యనారాయణ, డీఎంహెచ్ఓ కోటాచలం, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర్‌రావు, కమిషనర్ రమాదేవి, నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, పాల సీతయ్య, కౌన్సిలర్లు కర్రి శివ, సుబ్బారావు, యాదగిరి, షాబుద్దీన్, జ్యోతి శ్రీనివాస్‌యాదవ్, సుశీల, రాజు, కోటిరెడ్డి, రమా, నిరంజన్‌రెడ్డి, కందుల చంద్రశేఖర్, పుల్లారెడ్డి, డాక్టర్ సుబ్బారావు, పబ్బా గీత, పాల్గొన్నారు.

26న పాలకవీడు మండల సర్వసభ్య సమావేశం

పాలకవీడు, ఫిబ్రవరి 23 : ఈ నెల 26న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ లక్ష్మి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 26న ఉదయం 11 గంటలకు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ గోపాల్ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి మండల ప్రాదేశిక, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని పేర్కొన్నారు.

సోమప్ప ఆలయంలో కొబ్బరికాయల అమ్మకానికి వేలం

నేరేడుచర్ల, ఫిబ్రవరి 23 : మండలంలోని సోమారం గ్రామ పంచాయతీ పరిధి బృగుమాలికా సోమేశ్వర దేవాలయంలో మార్చి 8న మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా కొబ్బరికాయలు అమ్మేందుకు శుక్రవారం బహిరంగ వేలం నిర్వహించారు. రూ.98 వేలు ఆదాయం లభించినట్లు దేవాదాయ ధర్మదాయ పర్యవేక్షణాధికారి సత్యనారాయణ, ఆలయ అధికారి మృత్యుంజయ శాస్త్రి తెలిపారు. పళ్ల నాగేశ్వర్ రావు అనే వ్యక్తి వేలం దక్కించుకున్నట్లు చెప్పారు. గతేడాది కంటే ఈ ఏడాది రూ.13 వేలు అదనంగా వచ్చినట్లు వెల్లడించారు.

సమాచార హక్కు వికాస సమితి మండల అధ్యక్షుడిగా వెంకన్న

మోతె, ఫిబ్రవరి 23 : సమాచార హక్కు వికాస సమితి మోతె మండల అధ్యక్షుడిగా సిరికొండ గ్రామానికి చెందిన కాంపాటి వెంకన్న ఎన్నిక య్యారు. శుక్రవారం నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు గుండకండ్ల ముకుందారెడ్డి చేతుల మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సమితి ఆశయాలను ముందుకు తీసుకెళ్లనున్నట్లు చెప్పారు.

సాగర్ నీటిని విడుదల చేయాలి : జడ్పీటీసీ సైదిరెడ్డి



హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న జడ్పీటీసీ సైదిరెడ్డి

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 23 : నాగార్జున సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని హుజూర్‌నగర్ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జున సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని మిర్యాలగూడ, కోదాడ, హుజూర్‌నగర్‌లో పొలాలు పొట్ట దశలో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటి బోర్లు పనిచేయక పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఇప్పటికే ఎకరాకు రూ.30 వేలు పెట్టుబడి పెట్టారని, పంట చేతికందేందుకు కనీసం పది రోజుల పాటు నీటిని విడుదల చేయాలని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్ నబి, గుజ్జుల అంజిరెడ్డి, అలీ, ఉస్తేల లింగారెడ్డి, ధనమూర్తి, భాస్కర్‌రెడ్డి, మట్టారెడ్డి, అంజిరెడ్డి, సైదులు, ముజీబ్, తోట భిక్షం పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి

గరిడేపల్లి : మండల పరిధిలోని పరెడ్డిగూడెం, వెంకట్రాంపురం, గారకుంటతండా, గానుగబండ పరిసర ప్రాంతాలకు సాగునీరు వదిలి రైతాంగాన్ని ఆదుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణానాయక్ అన్నారు. ఎండిపోతున్న పంట చేలను ఆయన పరిశీలించి మాట్లాడారు. నీటి విడుదల చేయకపోతే రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని పేర్కొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు

విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు పంపిణీ చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకుడు కిరణ్

నూతనకల్, ఫిబ్రవరి 23 : మండలంలోని మిర్యాల జడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు ఎన్ఎస్‌యూఐ నాయకుడు ఇరుగు కిరణ్ కాంగ్రెస్ నాయకుడు చల్లా తేజ సహకారంతో శుక్రవారం పెన్నులు, ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పసుల అశోక్‌యాదవ్, అనంతుల మధు, కాస శంకర్, బంటు క్రాంతి, హరీశ్, నాగేశ్, రాజు, సాయి, రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు : ఎంపీపీ శ్రీనివాస్

హుజూర్‌నగర్ : వేపలసింగారంలో నూతన బోరును ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్

హుజూర్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 23 : వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మండలంలోని వేపలసింగారంలో మండల పరిషత్ నిధుల నుంచి మంజూరు చేసిన నూతన బోరును ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోపిరెడ్డి, ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆదినారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ జయరాజు, చిన్నప్ప, పంచాయతీ కార్యదర్శి గిరిజాకుమారి పాల్గొన్నారు.

నీటి ఎద్దడిపై చర్యలు తీసుకోవాలి

మోతె : వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని దళిత, గిరిజన వాడల్లో మంచినీటి కోసం వ్యవసాయ బావులు, బోర్ల దగ్గర ఇప్పటికే బారులు తీరుతున్నారన్నారు. పాలేరు రిజర్వాయర్ నీటి నిల్వ పడిపోవడం వల్ల మండలంలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉన్నదన్నారు. నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరారు.

తుంగతుర్తి కోర్టుకు రెగ్యులర్ జడ్జిని నియమించాలి

- తుంగతుర్తి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జ్ఞానసుందర్

తుంగతుర్తి, ఫిబ్రవరి 23 : తుంగతుర్తి కోర్టుకు రెగ్యులర్ జూనియర్ సివిల్ జడ్జిని నియమించాలని తుంగతుర్తి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎ.జ్ఞానసుందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. కోర్టు భవన నిర్మాణానికి ప్రభుత్వం 199 సర్వే నంబర్‌లో 3 ఎకరాల 20 గుంటల భూమి కేటాయించినట్లు చెప్పారు. ఆ స్థలంలో వెంటనే భవన నిర్మాణం చేపట్టాలన్నారు. స్టెనో ఉద్యోగి, అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాదిని నియమించాలని కోరుతూ ఇప్పటికే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, పోర్టు పోలియో జడ్జీ సూర్యాపేట జిల్లా, రిజిస్ట్రార్ జనరల్, రిజిస్ట్రార్ విజిలెన్స్‌కు వినతి పత్రాలు అందజేసినట్లు వెల్లడించారు. వెంటనే రెగ్యులర్ జడ్జీని నియమించి భవన నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నాగారం, ఫిబ్రవరి 23 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన ఫణిగిరి శివారులో గురువారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన చెరుకు ఉప్పలయ్య (48) అదే గ్రామానికి చెందిన కొమ్ము ఉపేందర్, మేడెబోయిన ఉపేందర్ ముగ్గురూ కలిసి తిరుమలగిరిలో జరిగిన ఓ ఫంక్షన్‌కు వెళ్లి రాత్రి సమయంలో బైక్‌పై స్వగ్రామానికి బయల్దేరారు. ఈ క్రమంలో ఫణిగిరి నుంచి ఈటూరు వైపు వెళ్తుండుగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి కింద పడ్డారు. ఈ ప్రమాదంలో బైక్ వెనుక కుర్చున్న చెరుకు ఉప్పలయ్య ఎగిరి వెనుక పడడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే చనిపోయాడు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 23 : హైదరాబాద్‌కు చెందిన మెడి విజన్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దండ శ్యామ్‌సుందర్‌రెడ్డి, సుదగాని నాగేశ్వర్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ, రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్టులకు పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరమైన వారికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి శస్త్ర చికిత్స నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు ఆస్పత్రి నిర్వాహకుడు ఖలీల్ అహ్మద్ సెల్ 9177999566 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

నేడు అర్వపల్లి యోగానందుడి కల్యాణం

మఠంపల్లి : పూజలో పాల్గొన్న భక్తులు

అర్వపల్లి, ఫిబ్రవరి 23 : అర్వపల్లి యోగానంద లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం స్వామి వారికి పంచామృత అభిషేకం, ధ్వజారోహణం నిర్వహించారు. అనంతరం ఆలయ మాఢ వీధుల్లో స్వామి అమ్మవార్లను ఊరేగించారు. అర్వపల్లికి చెందిన మోత్కూరు పరిపూర్ణాచారి సోమలక్ష్మి దంపతులు స్వామి పవలింపు సేవ కోసం టేకు ఉయ్యాలను బహూకరించారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన స్వామి కల్యాణ మహోత్సవాన్ని శనివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. మహోత్సవానికి ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి హాజరై ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. స్వామి కల్యాణ ఏర్పాట్లను ఎమ్మెల్యే మందుల సామేల్ శుక్రవారం పర్యవేక్షించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మోరపాక సత్యం పాల్గొన్నారు.

నేడు చౌటపల్లిలో వేణుగోపాలుడి కల్యాణం

మఠంపల్లి : బ్రహ్మోత్సవాల్లో భాగంగా మండలంలోని చౌటపల్లి గ్రామంలో కొలువైన వేణుగోపాలస్వామికి శుక్రవారం ప్రత్యేక పూజలు కొనసాగాయి. తెల్లవారుజామున సుప్రభాత సేవ, మూలమంత్ర హోమం, రథవాస్తు హోమం, సాయంత్రం 6 గంటలకు నిత్య హోమం, బలిహరణ తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. నేడు స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ ఎంపీ లక్ష్మణ్‌రావు తెలిపారు. పూజా కార్యక్రమాల్లో యజ్ఞాచార్యులు సాయి కుమారాచార్యులు, ఉత్సవ కమిటీ చైర్మన్ సింగారపు సైదులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అధికారులు సమయ పాలన పాటించాలి

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఈఓ శిరీష

- జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష

మోతె, ఫిబ్రవరి 23 : అధికారులు సమయపాలన పాటించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని జడ్పీ డిప్యూటీ సీఈఓ బి.శిరీష అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో రికార్డులను ఆమె పరిశీలించి మాట్లాడారు. సమయ పాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనులు కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ హరిసింగ్, సూపరింటెండెంట్ వెంకటాచారి పాల్గొన్నారు.

ఐదేండ్లలోపు పిల్లలందరికీ పోలియా చుక్కలు వేయాలి

- మండల వైద్యాధికారి పుష్పలత

హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న మండల వైద్యాధికారి పుష్పలత

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 23 : మార్చి 3న ఐదేండ్ల లోపు పిల్లలందరికీ పోలియా చుక్కలు వేయాలని మండల వైద్యాధికారి పుష్పలత అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో వైద్య సిబ్బంది, ఆశ, అంగన్‌వాడీలకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో మొదటి రోజు 90 శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, రూట్ సూపర్‌వైజర్లు నూర్జహాన్ బేగం, సీహెచ్ పద్మ, గజగంటి ప్రభాకర్, ఇందిరాల రామకృష్ణ పాల్గొన్నారు.

చిలుకూరులో ముగ్గుల పోటీలు

ముగ్గులను పరిశీలిస్తున్న ఉత్సవ నిర్వాహకులు

చిలుకూరు, ఫిబ్రవరి 23 : చిలుకూరులో నూతనంగా నిర్మించిన లక్ష్మీ తిరపతమ్మ గోపయ్య స్వాముల దేవాలయంలో కల్యాణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలకు తాసీల్దార్ దవకుమార్, డీటీ కరుణశ్రీ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శైలజ, ఆర్ఐ మంజుల, నిర్వాహకులు సైదిరెడ్డి, వీరారెడ్డి, నర్సిరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

స్వపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

సూర్యాపేట అర్బన్, ఫిబ్రవరి 23 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నం-2లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా అలరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉదయశ్రీ పాల్గొన్నారు.

రైతులను హత్య చేస్తున్న మోదీని గద్దె దింపాలి

- సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా నాయకులు

బొడ్రాయిబజార్ : బ్లాక్ డేలో భాగంగా నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా నాయకులు

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 23 : నల్ల చట్టాలను రద్దు చేయాలని, రైతులకు ఇచ్చిన హామీలను నేటికి అమలు చేయకుండా, ఢిల్లీలో శాంతియుత ఆందోళన చేస్తున్న రైతులను హత్య చేస్తున్న ప్రధాని మోదీ ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దింపాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పల్లి శివకుమార్ అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చ పిలుపులో భాగంగా శుక్రవారం రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద బ్లాక్ డే నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, నాయకులు పేర్ల నాగయ్య, వీరబోయిన రమేశ్, చంద్రకళ, రేణుక, జయమ్మ, వీరబాబు, చిత్తలూరి లింగయ్య, శ్రీకాంత్, వినయ్, పద్మ, సునిల్ పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

నేరేడుచర్ల : దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దులో శాంతియుత నిరసన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసులు జరిపిన కాల్పుల్లో యువ రైతు శుభకరణ్‌సింగ్ మృతికి నిరసనగా సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో పట్టణంల